
‘ఆటా’ జనికాంచె...
ఎండ్లూరి సుధాకర్

# ' ఆటా' జనికాంచె

( అమెరికా యాత్రా కవితలు )

ఎండ్లూరి సుధాకర్

మానస మనోజ్ఞ ప్రచురణలు

రాజమండ్రి

**'ATA' Janikanche...**
**America travelogue poetry**
by
**Yendluri Sudhakar**
86-15-4, G1
Sri Leo Towers
Tilak Road
Rajahmundry-533 103 (AP)
Ph: 0883-2445016
9246650771
© Hemalatha

First published
**June, 2006**

Cover & Book designed by
**Ramana Jeevi**

Printing
**Charitha Impressions**

Books available at
**Dr. S.R.Boya**
6, Cliff drive
Minerel wells
Texas - 76067, U.S.A
**Visalandhra publishing house**
**Novodaya book house**
**Prajasakti book house, Telugu book house**
**Disa pustaka kindram**

Price
Rs. 50/-
$-10

# కృతజ్ఞతలు

*అమెరికాలో నన్ను ఆదరించి, ఆతిథ్యమిచ్చిన ప్రవాసాంధ్రులకూ, ఆటా వారికీ, పురస్కారం ఇచ్చిన డెట్రాయిట్ రజతోత్సవ తెలుగు సంఘం వారికీ...*

*ఇంకా*

*డా|| బోయరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి సుభాషిణి, డల్లాస్*

*డా|| గవ్వ సంధ్య*

*నందివాడ ఉదయ భాస్కర్ శివాని, టెక్సాస్*

*డా|| కలిశపూడి శ్రీనివాసరావు, వసుంధర న్యూయార్క్*

*డా|| ఆరి సీతారామయ్య, ఉషా డెట్రాయిట్*

*డా|| అప్పాజోస్యుల సత్యనారాయణ, శ్రీలక్ష్మి న్యూయార్క్*

*డా|| జువ్వల మోహనరామిరెడ్డి, జయ*

*డా|| కట్టమంచి ఉమాపతి రెడ్డి, గీత చికాగో*

*బండ్లమూడి కిషోర్, అనూరాధ న్యూయార్క్*

*విష్ణుబొట్ల సోదరద్వయం హ్యూస్టన్*

*మాధవ కృష్ణ, లక్ష్మి ప్లేనో, టెక్సాస్, చంద్ర కన్నెగంటి దంపతులు,*

*నిట్టల శామ్యూల్, సుధా రత్నాంజలి చికాగో*

*కేతు శశి విన్నకోట రవిశంకర్ మిత్రులు కొలంబియా,*

*డా|| చంద్రారెడ్డి (సర్జన్)*

*నా అమెరికా యాత్రకి సహకరించిన మా పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అధికారులకూ, ముఖ్యంగా బేతవోలు రామబ్రహ్మం గారికీ, అమెరికాలో నా ' నల్లద్రాక్ష పందిరి' ఆవిష్కరణకు సహకరించిన పాన్నెకంటి సువర్చలా శశికిరణ్‌కీ, ( జె.జె.ప్రచురణలు) పానుగోటి ప్రశాంత్‌కి, సులువుగా పాస్‌పోర్ట్ ఇప్పించిన మూర్తి (విశాఖ)కి, నాతో పాటు వీసా కష్టాలు పంచుకున్న మిత్రుడు వేదవ్యాస్‌కి, నా సంచులు సర్దిన రాజమండ్రి ఆలీకి, హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో వీడ్కోలు ఇచ్చి తిరిగి స్వాగతం పలికిన డా|| బెల్లంకొండ రాజశేఖర్, సెంట్రల్ యూనివర్సిటీకి, నేను అమెరికాలో ఆశువుగా చెప్పిన కవితల్ని నోట్‌బుక్ ఇచ్చి న్యూయార్క్‌లోని తమ పాతాళ గృహం (బేస్‌మెంట్)లో కూర్చోబెట్టి రికార్డ్ చేయించిన డా|| కలిశపూడి శ్రీనివాసరావుకి, నా ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులకు, బంధువులకు, మిత్రులకు, వీధి బడి నుంచి విశ్వవిద్యాలయం దాకా పాఠాలు చెప్పిన గురువులకూ నా ఉద్యోగ జీవితానికి ఊపిరులూదిన డా|| సి.నారాయణరెడ్డి గారికి, డా|| ఎన్.గోపీ సార్‌కి, ఈ పుస్తకం ఇలా రావటానికి సహకరించిన రమణజీవికి, ఆత్మీయ శిష్యులు డా|| ఇక్బాల్ చంద్‌కి, బొంతా అర్జున్‌కి, నా అమెరికా జ్ఞాపకాల తీపిసంతకం నరేంద్ర మధురాంతకం, నా కవిత్వానికి నిత్యప్రేరణ నా చిన్నారులు మానస (బి.ఎ. సైకాలజీ), మనోజ్ఞ (ఇంటర్మీడియట్)లకు నా శ్రీమతి పుట్ల హేమలతకు మరెందరికో... పేరు పేరునా... కృతజ్ఞతలు!*

# 1

అమెరికా రమ్మని

ఆహ్వానించింది ' ఆటా'

నిజంగా నమ్మలేకపోయాను

లేఖ అందుకున్న పూట

ఆ క్షణం నుంచే మొదలయ్యింది

నా మనసులో సయ్యాట

పాసుపోర్టు నుంచి

ఎయిర్ పోర్టు దాకా

ఏర్పాటు ఒక వేట

వీసా దొరికితేనే తీరుతుంది

విదేశి ఉబలాట

అప్పుడనిపించింది

అమెరికా యాత్ర

అంత సులభం కాదు బేటా!

# 2

మదరాసులో

వీసా రేసులో

ఎన్ని మాడిపోయిన ఫేసులో!

    అమెరికన్ కాన్సులేటు

    అది మన అదృష్టాలకు గేటు

పెందల కడనే

మందల కొద్ది జనం

ఏ యాభై మందికో

ఆ పూటకు దర్శనం

పేవుమెంట్లు మీద

పేపర్లు పరుచుకొని గడపాలి

దొరల కటాక్షం దొరకలేదా?

పరీక్షలకు మళ్ళీ సిద్ధం కావాలి

వీసా దొరికినోడే ఇక్కడ మూసా [1]

వీసా చిక్కినమ్మే నవ్వుల మోనాలీసా

[1] మూసా = మోషే - మోజస్

# 3

చిన్నప్పుడు

గాలి మోటారు కనిపిస్తే

గగన ధ్వనులు వినిపిస్తే

ఆకాశంలోకి చూస్తూ

అదే పనిగా గంతులేస్తూ

వెర్రిగా కేకలేస్తూ

జెర్రిలా పరుగులు తీశాను

ఇవాళ

లుప్తాన్నా ఫ్లైట్లో

ఆలోచనల ఒంటరినైట్లో

ఆకాశయానం

ఆనందగానూ ఉంది

బాలమిత్రులు లేనందుకు

బాధగానూ ఉంది.

# 4

మా విమానం

ముంబాపురి నుంచి

' అంబా సుతా'   అంటూ

అంబరానికెగసింది

నాలుగ్గంటల తెల్లవారుఝామున

నాస్టా పెట్టారు

యాస్టకొచ్చినా

టేస్టుగా వుందని తిన్నాం

హాంఫట్ అని అరిగేలోపే

' ఫ్రాంక్‌ఫర్ట్'   ప్రత్యక్షమయ్యింది

నిండు జవ్వనిలా జర్మనీ

గుర్తు తెచ్చుకున్నాను

ఛలోక్తులు విసిరే మా సంస్కృత గురువు శర్మని

' నాటి శర్మలే నేటి జర్మనులోయ్!'

# 5

*తొలిసారి*

*విదేశీయానం*

*మొదటి రాత్రి*

*గదిలో వధువులా!*

*ఓం ప్రథమంగా*

*పుచ్చుకుంటున్న*

*ఫారిన్ మధువులా*

*ఏం చెప్పను?*

*అంతా వింతలా*

*అదోలా*

*ఏదోలా!!*

# 6

పాచి మొహంతోనే

స్కాచిపోసింది

విమాన సాఖీ

నేనేమో

' వైన' [2] తేయుణ్ణి కావాలనుకున్నాను

నోరు కాస్త విప్పేసరికి

బారుబండి ' త్రో  సుకుంటూ

బీరుబాబుల వైపు

జోరుగా వెళ్ళిపోయింది...

జోరీగలాగా...

---

[2] వైన్ = ద్రాక్షరసం, వైనతేయుడు=గరుత్మంతుడు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=159**